నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 5 డిసెంబర్ 2023 | పేజీలు : 04



## ప్రజా తీర్పును గౌరవిస్తాం..

- దయాకర్ రావు నాయకత్వంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు

2



### చరిత్ర సృష్టించిన అచ్చంపేట

# ఎమ్మెల్యే అభ్యర్థులు

- ఆ ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులే
- అచ్చంపే నియోజకవర్గ వాసికి సీఎం పీఠం....?
- నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం



2

అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేల అభ్యర్థులు చరిత్ర సృష్టించబోతున్నారు...? ఒకే నియోజకవర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు అధికారంలో చోటు సంపాదించుకోవడంతోపాటు సీఎం పీఠం అవరోధిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజలు అర్షద్వనాలతో స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు. అచ్చంపేట, కొడంగల్, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థులు గా గెలుపొందడం జరిగింది.

### ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసిన

## పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్ వైపే...

మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్




**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 04:** పాలకుర్తి ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన యశస్విని రెడ్డిని ఓడించడానికి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని కుట్రలు చేసినా పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ వైపే నిలిచారని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ లు అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు

మిగతా 2లో

నేటి ఫోకస్ న్యూస్
మంగళవారం 5 డిసెంబర్ 2023

# ఎర్రబెల్లి ఎన్ని కుట్రలు చేసిన పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్ వైపే

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకుర్తిలో నిరంకుశ,నియంతృత్వ పాలన అంతం అయిందని, ప్రజలకు విముక్తి లభించిందని,ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చిత్తు చిత్తుగా ఓడించారని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి అధికార అహంకారంతో భయభ్రాంతులకు గురి చేశాడని విమర్శించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు అనేక విధంగా ఇబ్బందులకు గురి చేశాడని,ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టాలని చూసినా,ఎన్నో రకాల ప్రలోభాలకు గురి చేసినా, డబ్బు, మద్యం ఎరజూపినా కూడా పాలకుర్తి ప్రజలు ఎర్రబెల్లికి సరైన గుణపాఠం చెప్పి పాలకుర్తి నుండి తరిమి కొట్టారని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేసి సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చిన ఎర్రబెల్లిని చిత్తు చిత్తుగా ఓడించారని, ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు అభివృద్ధి చేయడానికే వచ్చారన్నారు.అరాచక పాలనకు అంతం చేసి ప్రజాపాలనకు పట్టం కట్టి మంచి పాలన చేసే యశస్విని రెడ్డికి పాలకుర్తిలో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు,కాంగ్రెస్ కార్యకర్తలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులు ప్రజలకు చెందే విధంగా కృషి చేస్తామన్నారు. పాలకుర్తిలో ఎన్నడు జరగని విధంగా ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, రాయపర్తి మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమండ్ల నరేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు నర్కూటి గజానంద్, భూసాని రాము,సర్పంచులు గోవర్ధన్ రెడ్డి, కాటం మల్లారెడ్డి,ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు బసలబోయిన మహేష్,కాంగ్రెస్ నాయకులు అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కృష్ణారెడ్డి,దేవరకొండ శ్రీనివాస్, మెరుగు మల్లేశం గౌడ్, దేవేందర్ రాజు, దీకొండ మధు,రమేష్, బానోత్ సాగర్, సంతోష్,గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న 'మిచౌంగ్' తుఫాన్

**- తుఫానుతో 144 రైళ్ల రద్దు**

**- జాబితాలో వందేభారత్, దురంతో సహా పలు ప్రధాన రైళ్లు..చెన్నై మార్గంలో దాదాపు అన్నిటికీ బ్రేక్**

**- దక్షిణ కోస్తాలో మొదలైన వర్షాలు, గాలులు**


**- 4,5,6 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు**

**సీమ, కోస్తాలోని పలు జిల్లాలపై ప్రభావం**

**5న బందరు–ఒంగోలు మధ్య తీరం దాటే అవకాశం**

**వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరికలు**

**కోస్తా ఓడరేవుల్లో ఒకటో నంబరు భద్రతా సూచిక**




**విశాఖపట్నం :** నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం తీవ్ర వాయుగుండంగా బలపడింది. శనివారం ఉదయం 11.30 గంటలకు నెల్లూరుకు 540 కిలోమీటర్లు ఆగ్నేయంగా, బాపట్ల, మచిలీపట్నానికి 650 కిలోమీటర్లు దక్షిణ ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి ఆదివారం ఉదయానికి తుఫాన్‌గా మారింది. దీనికి మయన్మార్ దేశం సూచించిన 'మిచౌంగ్' అని పేరు పెట్టారు. తరువాత వాయువ్యంగా పయనించి దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరానికి ఆనుకుని నాలుగో తేదీ ఉదయానికల్లా పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది.

# ప్రజా తీర్పును గౌరవిస్తాం..

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 04:** అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి ప్రజలు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ గౌరవిస్తుందని,దయాకర్ రావు నాయకత్వంలో బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ ఎదురులేని నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావుకు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పాలకుర్తి ప్రజలు అవకాశం కల్పించారని,వారి రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. దయాకర్ రావు అధికారం ఉన్నా లేకపోయినా ప్రజలతోనే ఉంటాడన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనని,అధికారంలో లేకపోయినా దయాకర్ రావు నాయకత్వంలో ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామన్నారు. పాలకుర్తినియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు.గెలుపు గర్వంతో కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ కార్యకర్తల ఇండ్ల ముందు హంగామా చేయడం సరికాదని, రెచ్చగొట్టే పద్ధతి మానుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కష్ట సుఖలలో అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నె నాగజ్యోతి నాగరాజు,నాయకులు కుర్ర శ్రీనివాస్, మన్నెం రాములు, గద్దల బిక్షపతి, జాటోత్ సురేష్, పోసాని రాములు, ఆశయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థులు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 4:**

అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేల అభ్యర్థులు చరిత్ర సృష్టించబోతున్నారు...? ఒకే నియోజకవర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు అధికారంలో చోటు సంపాదించుకోవడంతోపాటు సీఎం పీఠం అవరోధిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజలు అర్షద్వనాలతో స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు. అచ్చంపేట, కొడంగల్, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థులు గా గెలుపొందడం జరిగింది. ఈ ముగ్గురు అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన వారే కావడం విశేషం. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన రేవంత్ రెడ్డి ది వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన యశస్విని రెడ్డి వంగూరు మండల%శీ% చింతపల్లి గ్రామానికి చెందిన మావిడాల మాధవి రెడ్డి తిరుపతిరెడ్డి కుమార్తె యశస్విని రెడ్డి. అచ్చంపేట నియోజకవర్గంలో జన్మించిన ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందడం పట్ల అచ్చంపేట ప్రజలు హర్షద్వనాలు తెలుపుతున్నారు. ముఖ్యంగా నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం....? ఎక్కబోతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆ ముగ్గురికి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తూన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు ఆరోగ్యశాఖ ఇవ్వాలి

ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 4



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని ఏ ప్రలోభానికి లొంగక పార్టీని అహర్నిశలు సేవ చేసిన నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ వంశీకృష్ణ కు వైద్యంలో అపార అనుభవం ఉన్న డాక్టర్ వంశీకృష్ణ కు ఆరోగ్యశాఖ మంత్రి ఇవ్వాలని నాగర్ కర్నూల్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సంబు శోభ కోరారు.మన్ననూర్ గ్రామంలో ఊరేగింపు జరిపారు. ఆరోగ్య వృత్తి నిశితంగా తెలిసియున్న సర్జన్ సర్జన్ డాక్టర్ వంశీకృష్ణకు ఆరోగ్య శాఖ మంత్రి ఇచ్చి న్యాయం చేయాలని మహిళలు నినాదాలు చేశారు. వారి కుటుంబమే డాక్టర్ల కుటుంబమని బీద సాధ ప్రజల గురించి పూర్తి అవగాహన ఉన్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కే మంత్రి పదవి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారని సంబు శోభా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల ,సరిత ,చిట్టి, బుజ్జి ,చిన్ని, సుజాత ,ప్రభావతమ్మ జయమ్మ ,అనిత ,మౌనిక ,స్వాతి చాలామంది మహిళలు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ ఊరేగింపు జరిపారు 9 సంవత్సరాల ఆరు నెలల కష్టాల నుండి బయటపడ్డామని వంశీకృష్ణకు మంత్రి పదవి ఇస్తే నల్లమల వాసులకు కష్టాలు తీరుతాయని వారు తెలిపారు.

## యశస్విని రెడ్డిపై అభిమానం చాటుకున్న యువకుడు..

**101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న వైనం..**

పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 04:





మండలం కేంద్రం లోని ఎమ్మెల్యేగా మామిడాల యశస్విని రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించిన విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపై ఓ కాంగ్రెస్ కార్యకర్త తన అభిమానాన్ని చాటుకు న్నాడు. పాల కుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి సంపత్ సోమవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాల యంలో 101 కొబ్బరికాయలు కొట్టి యశస్విని రెడ్డి గెలవాలన్న తన మొక్కును తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. యశస్విని రెడ్డి గెలవాలని తాను దేవుడికి మొక్కుకున్నానని, అందులో భాగంగానే 101 కొబ్బరికాయలు కొట్టానని చెప్పాడు. యశస్విని రెడ్డిని పాలకుర్తి ప్రజలు ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించడం సంతోషంగా ఉందని అన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో పాలకుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి శ్రీనివాస్, వంగాల సుధాకర్, తాళ్లపల్లి ఆగయ్య, తాళ్లపెల్లి వెంకన్న, సోమలింగం, బుచ్చి ఎల్లమ్మ, బయ్యమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పోరాటంతోనే ఎర్రబెల్లి ఓటమి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 04:



ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి తో పాలకుర్తి నియోజకవర్గంలో అరాచక పాలన, నిరంకుశ,నియంతృత్వ పాలన అంతం అయిందని, పాలకుర్తి ప్రజలకు విముక్తి లభించింది అని , బీజేపీ ఉద్యమం ప్రభావం తోనే దయాకర్ రావు ఓటమి పాలయ్యారు.అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి తెలిపారు.సోమవారం తొర్రూర్ లో బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావుకు పాలకుర్తి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చిత్తు చిత్తుగా ఓడించారని ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టాలని చూసినా ఎన్నో రకాల ప్రలోభాలకు గురి చేసినా డబ్బు, మద్యం ఎరజూపినా కూడా పాలకుర్తి ప్రజలు చాలా చైతన్యవంతులని ఎర్రబెల్లికి సరైన గుణపాఠం చెప్పి పాలకుర్తి నుండి తరిమి కొట్టారని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేసి తన అనుయాయులకు, సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చిన దయాకర్ రావు కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని తెలిపారు.రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలన అంతం అయిందని తెలంగాణ ప్రజలకు కేసిఆర్ నియంతృత్వ పాలన నుంచి విముక్తి లభించింది. అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి ఓట్లు దండుకున్నదని, డబ్బు, మద్యం విపరీతంగా పంపిణీ చేసే ప్రజాస్వామ్య వ్యవస్థ ను అపహాస్యం చేసింది అని తెలిపారు.బీజేపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి,భాధ్యత కలిగిన ప్రతిపక్షం గా ప్రజల కోసం పనిచేస్తాం అని తెలిపారు.ధేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ నాలుగు రాష్ట్రాల్లో విజయదుందుబి మోగించింది. అని ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ధేశం సురక్షితంగా ఉంటుంది అని ప్రజలు నమ్ముతున్నారు అని , మోడీ గారి నాయకత్వమే ఈధేశానికి శిరోధార్యం అని తెలిపారు.ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులు 15వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు, దుబ్బ రాజశేఖర్, జిల్లా కార్యదర్శులు సాయిని ఝాన్సీ, సోమన్న,తొర్రూర్ రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ , చింతా సృజన్, కమ్మగాని శ్రీకాంత్, రాజేష్ ,ఉపేందర్, యాకయ్య,పులేందర్,విజయ్ కుమార్, నవీన్, సంతోష్, శివ, రాజేందర్ ,రవి, సందీప్, శివ సాయి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.





## కార్తీక సోమవారం సందర్భంగా.... ఉసిరి చెట్టు ఆవరణంలో వనభోజనాలు

### పద్మశాలి మహిళా సంఘం






కార్తీక మాసం సోమవారం సందర్భంగా పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో ఉసిరి చెట్టుకు పూజలు చేసి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పద్మశాలి జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి సి బి ఎం ట్రస్ట్ చైర్మన్ అనురాధ , కౌన్సిలర్ సునీత పాల్గొని పూజలు చేశారు. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అఖండ మెజారిటీతో విజయం సాధినందుకు పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో వంశీకృష్ణ సతీమణి అనురాధ ను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అటవీశాఖ కార్యాలయంలో ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు కర్నాటి నిర్మల, యువజనసంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, శ్రావణి, సరిత, హైమావతి, నిర్మల, గీత, శకుంతల, కల్యాణి, కృష్ణవేణి, తిరుపతమ్మలు పాల్గొన్నారు.

# అచ్చంపేట ప్రజల దీవెనలతో జిల్లాలో టాపర్‌గా గెలిపించారు

- ఇది నా విజయం కాదు నా అచ్చంపేట ప్రజల విజయం
- నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవకే అంకితం అవుతా
- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ







**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్, డిసెంబర్ 4:**
గత 20 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో సేవలందిస్తూ, ఒక టర్మ్ ఎమ్మెల్యేగా గెలుపొంది. మూడు పర్యాయలుగా ఓటమి చవిచూసిన స్థానిక నాయకుడు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు అచ్చంపేట ప్రజానీకం ఓటు ద్వారా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుకు గతంలో ఏ నాయకుడు ఓటమి చవిచూడకుంట ఉండే విధంగా ప్రజలు 50 వేల పైచిలుకు అత్యధిక మెజారిటీతో గెలిపించి తిరారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ 50వేల 627 ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపించి తీర్పునిచ్చారు. అచ్చంపేట మొత్తం ఓటర్ల సంఖ్య 242,129 లక్షలు కాగా, 1,94, 07 7 పోలయ్యాయి. డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు 92, 229 ఓట్లు వచ్చాయి. మెజార్టీ 50,627 రావడం జరిగింది. సమీప అభ్యర్థి అయిన గువ్వల బాలరాజు పై 50వేల 627 ఓట్ల ఆధిక్యం సంపాదించి ఉమ్మడి జిల్లాలోనే టాప్ లో నియోజకవర్గ ప్రజలు విజయకేతనం ఎగరవేసి తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ...... ఈ విజయం మీ అందరి కృషి వల్ల సాధించడం జరిగిందని ఈ విజయ%శీ% వెనక మీరందరూ ఉన్నారన్నారు. ఈ తీర్పు నాది కాదు మీరు ఇచ్చిన విజయం అని తెలిపారు. అచ్చంపేట ప్రజల శ్రేయస్సు కొరకు నిరంతరం పనిచేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఎవరు ఇబ్బందులకు గురి చేయొద్దని కార్యకర్తలకు సంబోధిస్తూ తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్కరు మనవారేనన్నారు. మనకు ఏకైక శత్రువుని మీ ఆశీర్వాదంతో ఓట్లు వేసి బాలరాజు గువ్వల బాలరాజు గువ్వ గుయ్యి అనేలా తన స్వగృహముమైన పోలికేపాడుకు పంపించినందుకు మీ అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నన్నారు. సస్యశ్యామలంగా ఉన్న నా ప్రాంతంలో దౌర్జన్యాలు, రౌడీజాలు చేసిన గువ్వలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు సీనియర్ నాయకులు అడ్వకేట్ రాజేందర్, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ బామిని రఘుపతి

**4 డిసెంబర్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోసోమవారం నాడు బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా తంగడపల్లి గ్రామ సర్పంచ్ సరస్వతి సిద్దన్న ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుగులయ్య స్వామి మాజీ సర్పంచులు జగదీశ్వర్ నర్సింలు వార్డు మెంబర్ లక్ష్మణ్ తాండా శంకర్ వీరన్న రవి లక్ష్మణ్ తాండ రవి తదితరులు పాల్గొన్నారు



## డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు



**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి- ( నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 4**
డాక్టర్ వంశీకృష్ణ గత 15 సంవత్సరాలుగా పార్టీని కాపాడుతూ, ఓడిపోయిన పార్టీకి అంకిత భావంతో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పని చేశారని అదేవిధంగా జిల్లాలోని నాలుగు ఎమ్మెల్యే స్థానాలను గెలిపించుకున్నారని,గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఇప్పుడు జిల్లాలో అత్యధిక మెజారిటీ ,రాష్ట్రంలో అత్యధిక మెజారిటీలో రెండవ స్థానం లో నిలిచిన డాక్టర్ వంశీకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వాలని అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు అన్నారు.

అచ్చంపేట ప్రాంతం నల్లమల ప్రాంతమని, చెంచులు ,ఆదివాసి ప్రజలు లంబడిలు, గిరిజనులు దళితులు అత్యధికంగా ఉన్నాయి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే డాక్టర్ వంశీకృష్ణ మంత్రి పదవి ఇచ్చి తీరాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర భరత్ కుమార్, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.